నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక



మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తదితరులు.

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 125 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం 29, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలి

- పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి
- విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి
- జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం
- బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశాలు

హైదరాబాద్,(నమస్తే ఉదయం): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు.

కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.

విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.... వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న ఐఐఆర్ఆర్ డైరక్టర్ డాక్టర్ ఆర్ ఎం సుందరం, ఆ సంస్థ ఉన్నతాధికారులు డాక్టర్ ఆర్ మహేందర్ కుమార్, డాక్టర్ ఎం బి బి ప్రసాద్ బాబు, షితాన్షు కుమార్, టిడియస్ ప్రకాష్, ప్రదీప్ సింగ్‌లు

అధికార భాషా అమలులో రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధనా సంస్థకు అవార్డు

రాజేంద్రనగర్, నవంబరు28(నమస్తే ఉదయం): అధికార భాష అయినా హిందీని అమలు చేయడంలో రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధన సంస్థ చేస్తున్న కృషికి అవార్డు లభించింది. గురువారం రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఎన్ ఐ పీ హెచ్ ఎం) లో జరిగిన జాతీయ సదస్సులో ఈ అవార్డును ఎన్ఐపి హెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డా. ఆర్ ఎం సుందరం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ పీ హెచ్ ఎం కు చెందిన డాక్టర్ జ్యోతి సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది..

- ఎన్.ఎస్.యూ.ఐ. మాజీ కార్యదర్శి జీ.ఆనంద్

రాజేంద్ర నగర్,(నమస్తే ఉదయం): అట్టడుగు వర్గ అభివృద్ధి చెందితే సాధిస్తుందని ఎన్ ఎస్ యూ ఐ మాజీ కార్యదర్శి జీ. ఆనంద్ అన్నారు. గురువారం కాటేదాన్‌లో బిసి ఎస్ సి, ఎస్టీ చైతన్య వి.జ్యోతి రావు పూలె 134వర్ధంతి అయన ముఖ్య అతిథులుగా. ఈ సందర్భంగా చైతన్య వేదిక ప్రతినిధులతో కలిసి పూలె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం అయన మాట్లాడుతూ...రానున్నది అణగారిన వర్గాలదే రాజ్యమని అభిప్రాయపడ్డారు. మహాత్మా జ్యోతి రావు పూలె అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు.అట్టడుగు వర్గాలను విస్మరించినవే ప్రభుత్వాలు అయినా మనుగడ సాధించలేవన్నారు.

చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కె.హరినాథ్ మాట్లాడుతూ బలహీన వర్గాలు అభివృద్ధికి తమ సంస్థ నిరంతరం కృషి చేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రియాంక, కార్యదర్శి మాలతి, రాజేంద్ర నగర్ మండల అధ్యక్షురాలు మాధవి, వర్కింగ్ ప్రసిడెంట్ డి.ప్రసాద్ పాల్గొన్నారు.

వెంకటాపురం డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 28(నమస్తే ఉదయం): మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వెంకటాపురం డివిజన్ బొహారా కమ్యూనిటీకి సంబంధించిన స్కూల్, శ్మశాన వాటికలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. గురువారం మల్కాజిగిరి నియోజకవర్గం వెంకటాపురం డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలోని బొహారా కమ్యూనిటీకి చెందిన శ్మశానవాటిక , ఎం.ఎస్.డి స్కూలు, కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద కమేళ ను ఆనుకొని ఉండడంతో సమస్య తలెత్తింది.

పెద్ద కామేళ ప్రాంతంలోని 134 బిల్డింగ్లకు సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ బొహరా శ్మశానవాటిక, స్కూల్ క్రింది నుండి ప్రవహిస్తుంది, పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే కంటోన్మెంట్ సి.ఈ. ఓ కు , జీ.హెచ్. ఎం.సి కమీషనర్ కు పరిస్థితిని వివరించానని, త్వరలోనే బలసమస్యకు పరిష్కారం చూపిస్తానని అన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

రాజేంద్రనగర్, నవంబరు 28(నమస్తే ఉదయం): మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆయన జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పూలే గారి త్యాగాలను, సమాజంలో సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ప్రసంగించారు.

పూలే ప్రజల హక్కుల కోసం, ముఖ్యంగా మహిళల విద్య, అన్యాయాల పరిష్కారం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ నేతలు, స్థానిక నాయకులు, మల్కాజ్గిరి ప్రజలు హాజరై మహాత్మ పూలే సేవలను స్మరించుకున్నారు.

వైద్య చికిత్స కోసం సీఎం సహాయ నిధి

మల్కాజిగిరి, నవంబర్ 28(నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా సి. ఎం.ఆర్.ఎఫ్ చెక్కులన ఎల్.ఓ.సి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పత్రాలను అందజేశారు. లబ్ధిదారుల వివరాలు మౌలాలి 138 డివిజన్‌కు చెందిన తస్లీమా సరియాకి 36,000, బిర్జీస్ ఫాతిమాకి 16,000, వాహబ్‌కి 60,000

గురుస్వామి కి 18,000, శివయ్యకి 42,000ల చెక్కులను శామ్యూల్ రాజుకి ఒక

లక్ష పదివేల రూపాయల ఎల్. ఓ .సి పత్రాన్ని , సయ్యద్ అహాద్ పాషా కి ఒక లక్ష యాభైవేల ఎల్. ఓ.సి మచ్చబొల్లరం డివిజన్ కు చెందిన పద్మావతి కి రెండు లక్షల రూపాయల ఎల్. ఓ.సి. , వినాయక్ నగర్ కు చెందిన ఇందిరా భాయ్ గారికి ఒక లక్ష రూపాయల ఎల్. ఓ. సి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే.. ఈ కార్యక్రమంలో

రావుల అంజయ్య, అమీనుద్దిన్, ఉస్మాన్, సంతోష్ నాయుడు, సాయి గౌడ్, ఇబ్రహీం, సాయికిరణ్, తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ సీతారాంపై చర్యలు తీసుకోవాలి: కస్టమర్ జనార్ధన్

రాజేంద్రనగర్, నవంబరు 28(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ లో ఆపరేటర్ గా పని చేస్తున్న సీతారాం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటానికి డబ్బులు తీసుకుని వేధిస్తున్నాడని కస్టమర్ జనార్దన్ గౌడ్ డి ఈ కి ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే... లక్ష్మీగూడా లో జనార్ధన్ చిన్న యూనిట్ను ప్రారంభించడానికి విద్యుత్ శాఖలో ఆర్టిజన్ గా పనిచేస్తున్న సీతారామును ఆశ్రయించాడు. అందుకు అవసరమయ్యే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని జనార్దన్ గౌడ్ విద్యుత్ ఆర్టిజన్ గా పనిచేస్తున్న సీతారామును కలిశాడు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటానికి మాట్లాడుకుని రెండు లక్షల రూపాయలు సీతా అడ్వాన్స్ కు ఇచ్చాడు. ఆగస్టు నెలలో అడ్వాన్స్ తీసుకున్న సీతార మ్ అటు పనిచేయడు ఇటు డబ్బులు తిరిగి ఇవ్వడు తనకు ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో యూనిట్ ప్రారంభం కాక నష్టపోతున్నానని రోజు ఎంత తిరిగినా ఫలితం లేకుండా పోయిందని దీంతో తాను శివరాంపల్లిలోని విద్యుత్తు డిఇ కార్యాలయంలో ఆర్టిజన్ సీతారాంపై ఫిర్యాదు చేశానని వెల్లడించారు. విద్యుత్ శాఖలో ఆర్టిజన్‌గా పనిచేస్తూ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు పనులు చేస్తున్న సీతారాం పై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు జనార్ధన్ కోరారు.

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కానికి ప్రభుత్వం చర్యలు

అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో దరఖాస్తుల పరిష్కారం

భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ

సర్క్యులర్ జారీ చేసిన నవీన్ మిట్టల్

హైదరాబాద్, (నమస్తే ఉదయం): ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్‌వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

మాలల ఆత్మగౌరవం కోసం పోరాటం

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి..

రాజేంద్రనగర్,నవంబర్ 28(నమస్తే ఉదయం): రాష్ట్రంలో 30 లక్షల జనాభా ఉన్న మాలలకు సరైన గుర్తింపు దక్కడం లేదని మాలల ఐక్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.మాలల ఆత్మ గౌరవం కోసం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో మాలల సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని, డిసెంబర్ 1న జరిగే ఈ సభకు పెద్ద ఎత్తున మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు.మాలలంతా సింహగర్జనలో పాల్గొని ఐక్యతను చాటాలని కోరారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబరు 1న లక్షలాది మందితో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాలల కోరారు.మాలలపై కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని,మాలల ఆస్థిత్వాన్ని కాపాడుకోవాలి అని ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన వర్గీకరణ తీర్పు కుల వివక్ష మాత్రమేనని, అన్ని రాజకీయ పార్టీలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారని, అందరం ఏకతాటి పైకి వచ్చి హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడానని,ప్రస్తుతం ఎన్ని విమర్శలు వచ్చినా,ఎవ్వరు సహకరించకపోయినా మాల జాతి కోసం ముందుండి కొట్లాడుతానని తెలిపారు. మాలలు ఐక్యంగా ఉండాలని,మాల జాతి ఆత్మ గౌరవం కోసం తాను పోరాడడానికి ముందుకు రావాలని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు పునరాలోచన చేయాలని,ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే సింహగర్జనకు మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చే యాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగితే మాలల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని అన్నారు.ఈ విషయాన్ని గుర్తు చేస్తూ మనువాదులకు సపోర్టు చేస్తున్న మంద కృష్ణమాదిగ మనువాదాన్ని వీడి దళితులుగా మనం ఒకటి కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాలల నాయకులు శ్రీధర్,బల్వంత్,పచ్చ శీనివాస్, పచ్చ నర్సింగ్ రావు, మంత్రి చంద్రశేఖర్, పంబాల రాజు,గొడుగు సంజీవ, పత్యార నరసింహ, పెండ్యాల జంగయ్య, ఏర్పుల కుమార్,శంకర్, యాదయ్య,కార్తీక్,నాని,సజ్జు, తదితరులు పాల్గొన్నారు.